

గర్మిళ్ల : రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఆయుధ పూజ నిర్వహిస్తున్న సీపీ రెమా రాజేశ్వరి



హాజీపూర్ : గుడిపేట బెటాలియన్‌లో ఆయుధపూజ చేస్తున్న కమాండెంట్

# ఘనంగా విజయదశమి

- జమ్మి చెట్లకు పూజలు చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు
- ఆలయాల్లో భక్తుల సందడి

దండేపల్లి, అక్టోబర్ 24: దండేపల్లి మండలంలోని గూడెం శ్రీసత్యనారాయణస్వామి ఆలయంలో విజయదశమి(దసరా)ను పురస్కరించుకొని మంగళవారం శమీపూజ నిర్వహించారు. గూడెం శ్రీదత్తసాయి ఆలయంలో శమీపూజ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు జమ్మి ఆకును ఇచ్చి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీదత్తసాయిబాబా ఆలయ వ్యవస్థాపకుడు, గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమాచార్యులు, గూడెం ఆలయ ముఖ్య అర్చకులు గోవర్ధన రఘుస్వామి, సంపత్‌స్వామి, వేదపారాయణదారు, ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది ఉన్నారు.

దండేపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. జమ్మి చెట్టుకు పూజలు చేశారు. అనంతరం దసరా శుభాకాంక్షలు తెలుసుకున్నారు. మండలంలోని ముత్యంపేట, దండేపల్లి, మేదరిపేట, తాళ్లపేట తదితర గ్రామాల్లో మాంసం విక్రయాలు జోరందుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, స్థానికులు ఉన్నారు.



దండేపల్లి : గూడెంలోని సత్యనారాయణ స్వామి ఆలయంలో శమీపూజలో పాల్గొన్న ఆలయ సిబ్బంది

**లక్షెట్టిపేటలో..**

లక్షెట్టిపేట, అక్టోబర్ 24: లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌లో విజయదశమి పండుగ సందర్భంగా సోమవారం వేదపండితుల సమక్షంలో ఆయుధ పూజ చేశారు. సీఐ కృష్ణ, ఎస్ఐ లక్ష్మణ్ సమక్షంలో పట్టణ పురోహితులు కొత్తపల్లి భరద్వాజ శర్మ ఆధ్వర్యంలో ఆయుధాలతో పాటు వాహన పూజలు చేశారు. స్టేషన్ ఆవరణలో జమ్మి చెట్టుకు పూజలు చేశారు.

**హాజీపూర్ మండలంలో**

హాజీపూర్, అక్టోబర్ 24 : మండలంలోని గ్రామాల్లో సోమవారం విజయదశమి వేడుకలను ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. వాహనాలను కడిగి అలంకరించి పూజలు చేశారు. జమ్మి చెట్టుకు పూజలు చేశారు. అనంతరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హాజీపూర్ ఎస్ఐ నరేశ్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

**జన్నారంలో..**

జన్నారం, అక్టోబర్ 24 : మండల కేంద్రంలోని పొనకల్‌లో విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో జమ్మి చెట్టుకు పూజలు చేశారు. సర్పంచ్ జక్కు భూమేశ్ ఆధ్వర్యంలో ప్రజలందరూ తరలివెళ్లి అక్కడ పూజలు నిర్వహించారు. రేండ్లగూడ, పాత పొనకల్, టీజీపల్లె, దేవునిగూడెం, తిమ్మాపూర్, రాంపూర్ గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాదాడి సరోజన, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, రాజారాంరెడ్డి, నెమలికొండ ఆశరాజ్, జాడి గంగాధర్, సులోచన తదితరులు పాల్గొన్నారు.

**నస్పూర్‌లో..**

సీసీసీ నస్పూర్, అక్టోబర్ 24: సీసీసీ నస్పూర్‌లో విలేజ్‌నస్పూర్, అంబేద్కర్‌కాలనీ, ఫ్లడ్‌కాలనీ, ఇందిరమ్మకాలనీ, తాళ్లపల్లి, సింగాపూర్ పునరావాసకాలనీ, సీసీసీ టౌన్‌షిప్, సంఘమల్లయ్యపల్లె, ప్రశాంత్‌నగర్, విలేజ్‌శ్రీరాంపూర్, సీతారాంపల్లి, పటేల్‌కాలనీ, తదితర ప్రాంతాల్లో జమ్మి చెట్లకు పూజలు చేశారు. ఆయా వార్డుల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సీసీసీ నస్పూర్ ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**రామగుండం కమిషనరేట్‌లో..**

గర్మిళ్ల, అక్టోబర్ 24: విజయదశమి పండుగ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి అన్ని రంగాల్లో విజయం చేకూర్చాలని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి అన్నారు. సోమవారం విజయదశమి సందర్భంగా కమిషనరేట్‌లో ఆయుధ పూజ, వాహనపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



దండేపల్లిలో జమ్మి పూజకు ర్యాలీగా వెళ్తున్న గ్రామస్తులు



లక్షెట్టిపేట : ఆయుధపూజ చేస్తున్న సీఐ, ఎస్ఐ



సీసీసీనస్పూర్ : అంబేద్కర్‌కాలనీలో నిర్వహించిన జమ్మి పూజలో పాల్గొన్న స్థానికులు



హాజీపూర్ : పడ్తన్‌పల్లిలో..



జన్నారం : పొనకల్‌లో జమ్మి పూజకు వెళ్తున్న గ్రామస్తులు, నాయకులు

## ఘనంగా దుర్గామాత నిమజ్జనం



మంచిర్యాల ఏసీసీ: శోభాయాత్రలో పోతురాజుల విన్యాసాలు

మంచిర్యాల ఏసీసీ, అక్టోబర్ 24 : మంచిర్యాల జిల్లా కేంద్రంలో విశ్వనాథ స్వామి ఆలయ ఆవరణలోని కల్యాణ మండపంలో బెంగాలీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి విగ్రహంతో శోభాయాత్ర నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్థానికంగా ఉన్న గోదావరిలో విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బోడ ధర్మేందర్, రీనా రాణి దాస్, దీపిక బిస్వాస్, దేవి పవిత్ర, ప్రియ సర్కార్, తదితరులు పాల్గొన్నారు.

**నస్పూర్‌లో..**



సీసీసీ నస్పూర్ : నాగార్జునకాలనీలో..

సీసీసీ నస్పూర్, అక్టోబర్ 24: సీసీసీ నస్పూర్‌లోని గోదావరికాలనీ, నాగార్జునకాలనీ, జయశంకర్‌కాలనీ, సీసీసీ ముక్కిడి పోచమ్మ ఆలయం, తదితర ప్రాంతాల్లో దుర్గాదేవీ విగ్రహాలను డప్పుచప్పుళ్ల మధ్య నిమజ్జనానికి తరలించారు. శోభాయాత్రలో భక్తులు నృత్యాలతో హోరెత్తించారు. అనంతరం విగ్రహాలను గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ సభ్యులు నీలం సదయ్య, వెంగళ కుమారస్వామి, రామిడి మహేందర్‌రెడ్డి, రిక్కుల గోపాల్‌రెడ్డి, కొలిపాక రమేశ్, చింతం రాజు, పొగాకు రమేశ్, తెప్పల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

**దండేపల్లిలో..**



దండేపల్లి : దుర్గామాతకు పూజలు చేస్తున్న భక్తులు

దండేపల్లి, అక్టోబర్24: దండేపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో దుర్గామాత విగ్రహాల నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీజే పాటలకు యువతీ యువకులు నృత్యాలు చేస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. అనంతరం గూడెం గోదావరితో పాటు, పలు చోట్ల నిమజ్జనం చేశారు.

**లక్షెట్టిపేట..**



లక్షెట్టిపేట : శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

లక్షెట్టిపేట, అక్టోబర్ 24: లక్షెట్టిపేట పట్టణంలో దుర్గాదేవి నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రలో భక్తుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం సమీపంలోని గోదావరి నదిలో విగ్రహాలను నిమజ్జనం చేశారు.